మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.

Fire Fox users download the font

సెర్చ్



e-paper
click to download



# ఎలుగుబంటి బేరం

కథ



ఒక ఊరి చివర అడవికి దగ్గరలో ఒక గుడిసె ఉండేది. అందులో ఒక ముసలి జంట నివసించే వారు. వారి ఇంటి పెరట్లో ఒక పెద్ద మామిడి చెట్టు ఉండేది. వేసవి కాలం దగ్గరకొస్తోంది. చెట్టు నిండా మామిడికాయలు. ఆ ముసలి జంట రోజూ చెట్టు వైపు చూస్తూ, ''ఎప్పుడు కాయలు పండుతాయా? ఎప్పుడు తిందామా?' అని ఎదురు చూసేవారు.

ఒకరోజు తాత, ''కాయలు దాదాపు పండినట్టే, రేపు మనకు విందు' అన్నాడు.
దానికి అవ్వ, ''సరే మీరు ఈరోజు అడవికి వెళ్ళి కట్టెలు తీసుకురండి. రేపు నేను పాయసం చేస్తాను. భోజనాల తరువాత హాయిగా మామిడి పళ్ళు తిందాం' అన్నది.

తాత కట్టెల కోసం అడవికి వెళ్ళాడు. అక్కడ ఒక ఎలుగుబంటి ఎదురయ్యింది. తాత ముందు భయపడ్డాడు కాని ఆ ఎలుగుబంటి స్నేహంగా ''ఏం తాతా! అడవికొచ్చావేం?' అని అడిగింది. తాత ''రేపు నా భార్య పాయసం చేస్తుంది. వంట కోసం కట్టెలు కావాలి కదా? అందుకే వచ్చాను' అన్నాడు.

పాయసం పేరు వినగానే ఎలుగుబంటి నోరూరింది. వెంటనే ''తాతా! నువ్వైతే కొన్ని కట్టెలే మోయగలవు. అదే నేనైతే చాలా కట్టెలు మోయగలుగుతాను. రేపు మీ ఇంటికి కట్టెలు తెస్తాను. నాకు పాయసం పెడతావా' అని అడిగింది.

తనకు శ్రమ తగ్గిందని సంతోషించి కొన్ని కట్టెలు మాత్రమే తీసుకొని ఇంటికి వెళ్ళాడు తాత. మరునాడు పాయసం చేసేటప్పుడు భార్యతో ''ఎలుగుబంటి కోసం పాయసం కొంచెం ఉంచాలి' అని అన్నాడు. కాని భార్యాభర్తలిద్దరూ పాయసం భలే రుచిగా ఉందని, ఒక్క చుక్క కూడా మిగల్చకుండా మొత్తం తినేశారు. ఇప్పుడు వాళ్ళకు దిగులు మొదలయ్యింది. ఎలుగుబంటి వచ్చాక ఏం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. ఇద్దరూ ముందు తలుపు తాళం వేసి వెనుక తలుపు నుండి వెళ్ళి ఇంట్లో దాక్కున్నారు.

ఎలుగుబంటి పెద్ద కట్టెల మోపు తీసుకొని వచ్చింది. ఇంటి బయట నిలబడి తలుపు కొట్టి కొట్టి అలసిపోయింది. ఆకలి తట్టుకోలేక ఇంటి పెరట్లో ఉన్న మామిడి చెట్టును కదిపి మామిడి పళ్ళను తినసాగింది. ఇది చూసి ముసలితాత కంగారుగా బయటకు వచ్చాడు. అప్పుడు ఎలుగుబంటి ''నీ పాయసం నాకొద్దు. ఈ మామిడిపళ్ళే బాగున్నాయి' అని అన్ని పళ్ళను తినేసింది!

More Headlines

| | |
|---|---|
| హోమ్‌లోన్ ఉద్యమం | ఇంగ్లిష్ ప్రోవెర్బ్స్ |
| చేపలు ఇళ్లు కట్టుకుంటాయా? | దారి కనుక్కోండి |
| తేడాలు కనుక్కోండి | అసూయ చేసే కీడు |
| యానాం విమోచనోద్యమం | వెనక్కి ఎగరగల జీవి ఏది? |
| ఇంగ్లిష్ ప్రోవెర్బ్స్ | ఈ రెండు బొమ్మల మధ్య తేడాలు కనుక్కోండి. |
| సరైన నిర్ణయం | పెద్ద హారర్ దాడి |
| ఇంగ్లిష్ ప్రోవెర్బ్స్ | అన్ని కుక్కలు మొరుగుతాయా? |
| తేడాలు కనుక్కోండి | దారి కనుక్కోండి |
| లోకజ్ఞానం | లియోనార్డో డావిన్సీ వైవిధ్య కళాపోషణ |
| దారి కనుక్కోండి | ఇంగ్లిష్ ప్రోవెర్బ్స్ |

1 2

Back to Listing Page

(0) Comments so far

కామెంట్స్

Post Your Comments:

Submit

Entire Contents © 2008 Sakshi
Contact Us